# శ్రీ పి. రామచంద్రా రెడ్డి

శ్రీ పి. రామచంద్రా రెడ్డి తొమ్మిదవ శాసనసభ (1989-1994) స్పీకరుగా 1990వ సంవత్సరం జనవరి 4వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నికై 1990వ సంవత్సరం డిసెంబరు 22వ తేదీ వరకు ఆ పదవిని నిర్వహించారు. వీరు స్పీకరుగా ఉన్నపుడే లైబ్రరీ కమిటీకి కొంతకాలం ఛైర్మన్‌గా పనిచేసారు.

వీరు 1929వ సంవత్సరము డిసెంబరు 3వ తేదీన మెదక్ జిల్లాలోని సంగారెడ్డిలో జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బి.ఎ., ఎల్.ఎల్.బి., వరకు విద్యాభ్యాసం చేసారు. వీరు కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీసు చేసారు.

శ్రీ రామచంద్రా రెడ్డి పటాన్‌చెరు పంచాయతీ సమితి అధ్యక్షునిగా, ఎ.పి. ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పాలకవర్గ సభ్యులుగా పనిచేశారు.

1962వ సంవత్సరములో మూడవ శాసనసభకు, 1972వ సంవత్సరములో ఐదవ శాసనసభకు, 1983వ సంవత్సరములో ఏడవ శాసనసభకు, 1985వ సంవత్సరములో ఎనిమిదవ శాసనసభకు, 1989వ సంవత్సరములో తొమ్మిదవ శాసనసభకు మెదక్ జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం నుండి ఎన్నికైనారు.

శ్రీ రామచంద్రా రెడ్డి శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి మంత్రి వర్గంలో 22.12.1990 నుండి 08.10.1992 వరకు భారీ పరిశ్రమల మంత్రిగా పనిచేసి చక్కని పాలనాదక్షుడుగా పేరు పొందారు.

వీరు స్పీకరుగా శాసనసభ కార్యకలాపాలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు.

శాసనసభ స్వయం ప్రతిపత్తి మరియు సభ్యుల విశేషాధికారాల గురించి విశేషంగా కృషి చేశారు. ఈ విషయంలో వీరు అత్యంత కీలకమైన రూలింగులను ఇచ్చారు.